శానిటేషన్ పనుల టెండర్‌కు దరఖాస్తులు

పరకాల, జూన్ 26 : మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల (ఆత్మకూరు)పాఠశాల/కళాశాలలో శానిటేషన్ పనుల టెండర్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణకుమారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో స్వీపింగ్/శానిటేషన్ చేసేందుకు ఆసక్తి ఉన్న వారు ప్రిన్సిపాల్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్/జేసీ(బాలికలు), ఆత్మకూరు పేరున రూ.వెయ్యి డీడీ చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలు పొందొచ్చని పేర్కొన్నారు. జనరల్, బీసీ వారు ఈఎండీ రూపేణా రూ.35వేలు, ఎస్సీ, ఎస్టీ వారు రూ.21వేల విలువైన డీడీని టెండర్ ఫారంతో జత చేసి జూన్ 28న ఒంటిగంట లోపు పాఠశాల ఆవరణలోని టెండర్ బాక్సులో వేయాలన్నారు. అదే రోజు మధ్యాహ్నం 3.30గంటలకు టెండర్లు తెరిచి అర్హులను ప్రకటిస్తామన్నారు.

కేయూ వీసీ ఎంపికకు సెర్చ్ కమిటీని నియమించాలి

సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డికి అకుట్ వినతి

వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఆకుట్ బాధ్యులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 26 : కేయూ వీసీ నియామకం కోసం వెంటనే సెర్చ్ కమిటీని వేయాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ (అకుట్) బాధ్యులు బుధవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అకుట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ శ్రీనివాస్, మామిడాల ఇస్తారి మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల్లో వీసీల నియామకం కోసం సెర్చ్ కమిటీలు ఏర్పాటైనా, కేయూలో మాత్రం ఇంకా వేయలేదన్నారు. 7 రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో టీచర్ల ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 65కు, 8 రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో 60 నుంచి 62కు పెంచారని, అలాగే రాష్ట్రంలోని యూనివర్సిటీల టీచర్ల ఉద్యోగ విరమణ వయసు పెంచాలన్నారు. 15 ఏళ్లుగా వర్సిటీల్లో టీచర్ల నియామకాలు జరగలేదని, కేయూలో 400కు పైగా రెగ్యులర్ టీచర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 83 మంది మాత్రమే ఉన్నారని, చాలామంది విద్యార్థులు డాక్టరేట్లు పొంది నిరుద్యోగులుగా ఉన్నారని, వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు జరిపి ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి కేయూకు పూర్తి స్థాయి పాలక మండలి, సెర్చ్ కమిటీ, వీసీ నియామకం త్వరలో చేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అకుట్ సంయుక్త కార్యదర్శి కిశోర్ కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సన్మానిస్తున్న టీఎన్జీవో నేతలు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని సన్మానించిన టీఎన్జీవోలు

హనుమకొండ, జూన్ 26 : టీఎన్జీవోలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయిని మాట్లాడుతూ.. ప్రజల ఓట్లతో గెలిచిన తాను అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి కడిపికొండ స్థలం విషయం తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, ఉద్యోగులకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పట్టభద్రులకు ప్రతినిధిగా పని చేస్తానని, తన గెలుపులో టీఎన్జీవోల పాత్ర మరువలేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఉద్యోగులేనన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం త్వరలోనే నెరవేరుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేశ్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మీప్రసాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి చైతన్య, మహబూబాబాద్ కార్యదర్శి నాగరాజు, జిల్లా నేతలు సలీం, చీకటి శ్రీనివాస్, రాజమౌళి, రాజ్యలక్ష్మి, సురేశ్, రాజేశ్‌ఖన్నా, గోపీకృష్ణ, రాంప్రసాద్, రామాంజనేయులు, భరత్, గౌతం, అనూప్, రాజీవ్, ప్రణయ్, పృథ్వీ, శ్రీలత, భగవాన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, పావని, యమున, ఇందిరా ప్రియదర్శిని, రజిత, రాజమణి, శ్రీలత, పైడిరాజు, సరస్వతి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో కూలర్ మాయం..

హనుమకొండ చౌరస్తా, జూన్ 26 : సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కూలర్ కనిపించడం లేదు. ఎండాకాలంలో ఉద్యోగుల కోసం కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన పెద్ద ఇనుప కూలర్‌ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రిన్సిపాల్, కాలేజీ సిబ్బంది నిర్లక్ష్యంతో కూలర్‌ను ఎవరో ఎత్తుకెళ్లారని, కాలేజీలో ఎన్నో విలువైన కంప్యూటర్లు ఉన్నాయని, వాటికీ రక్షణ కరువైందని ఉద్యోగులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతిని వివరణ కోరగా, కాలేజీ బయట ఉన్న కూలర్ పోయి చాలా రోజులవుతున్నదని సమాధానం ఇచ్చారు. కాగా కాలేజీలో ఎంతోమంది అటెండర్లు ఉన్నా గేటు వద్ద కాపాలా ఉండాల్సిన యూనివర్సిటీ సెక్యూరిటీ సిబ్బంది బెల్ మోగించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమష్టి కృషితో సత్ఫలితాలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 26 : ప్రయాణికులకు మెరుగైన సేవలందించడం ద్వారానే హైర్‌బస్ యజమానులు, ఆర్టీసీ కార్పొరేషన్‌కు మంచి ఫలితాలు అందుతాయని ఆర్టీసీ వరంగల్–2 డీఎం సురేశ్ అన్నారు. బుధవారం హైర్‌బస్ ఓనర్ల నూతన కమిటీ పరిచయ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమష్టిగా నూతన కమిటీ ఆర్టీసీ యాజమాన్యానికి సహకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధ్యక్షుడిగా చెన్నూరు శ్రీను, కార్యదర్శి ఎండీ పర్వేజ్, కోశాధికారి లక్కం శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రీజియన్ హైర్‌బస్ ఓనర్ల అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డి, షఫీ, లింగారెడ్డి, గోపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

భీమదేవరపల్లి : మండల కేంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, పోలీసులు

డ్రగ్స్‌తో యువత నిర్వీర్యం

- మాదక ద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేయాలి
- మత్తు పదార్థాలకు బానిస కావొద్దు
- అదనపు కలెక్టర్ రాధికాగుప్తా
- అదాలత్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ

హనుమకొండ, జూన్ 26 : మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతోందని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం మహిళ, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదాలత్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదాలత్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు మత్తు పదార్థాల దుర్వినియోగం, పర్యవసానాలపై నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలను చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలో పాఠశాలలు, కళాశాలల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నారని, యువత విందులు, పార్టీల పేరుతో మత్తు పదార్థాలను తీసుకుంటూ భవిష్యత్ నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియజేయాలని టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటుందని అడిషనల్ డీసీపీ రవి పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో సాంబశివరావు తెలిపారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం, పర్యవసనాలపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి మధురిమ పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేసి, మాదక ద్రవ్యాల దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో డీసీపీ సురేశ్, జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్, ఏసీపీలు కొత్త దేవేందర్‌రెడ్డి, తిరుమల్‌రావు, నందిరాం నాయక్, సీఐలు దుర్గా భవాని, సత్యనారాయణ, సురేశ్, రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, డెమో అశోక్‌రెడ్డి, డాక్టర్లు ఉమశ్రీ, ప్రహసిత్, అహ్మద్, ఐసీడీఎస్ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్‌ఆర్వో రవి కృష్ణ, ప్రొఫెసర్ రవి కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

డ్రగ్స్‌తో అంధకారంలోకి జీవితాలు..

పరకాల : డ్రగ్స్ వినియోగంతో జీవితాలు అంధకారంలోకి వెళ్తాయని, వీటి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఏసీపీ కిశోర్‌కుమార్ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా పెట్రోలింగ్‌ను పెంచి మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. డ్రగ్స్‌పై సమాచారం ఉంటే 8712671111 లేదా టోల్ ఫ్రీ నంబర్ 14446కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐ రవి రాజు, మున్సిపల్ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

భీమదేవరపల్లిలో..

భీమదేవరపల్లి : మాదక ద్రవ్యాలకు బానిసై యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారని ముల్కనూరు ఎస్సై నండ్రు సాయిబాబు అన్నారు. భీమదేవరపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రహమాన్, సిబ్బంది కేఎల్‌ఎన్ స్వామి, శ్యామల, స్వరూప, రాణి పాల్గొన్నారు.

యువత పెడదారి పడుతోంది..

ఆత్మకూరు : డ్రగ్స్ వాడకం వల్ల యువత పెడదారి పడుతున్నదని సీఐ క్రాంతికుమార్ అన్నారు. ఆత్మకూరు జడ్పీఎస్‌ఎస్‌లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ విక్రయిదారులపై పీడీ యాక్ట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దామెరలో..

దామెర : మండలంలోని ఓగ్లాపూర్ కేర్ ఫార్మసీ కళాశాల, డీస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సీఐ రంజిత్‌రావు, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎస్సై కొంక అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్, డీస్నీ డైరెక్టర్లు దినేష్‌చందర్, రాకేశ్‌భాను తదితరులు పాల్గొన్నారు.

దామెర : ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ రంజిత్‌రావు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

సుబేదారి : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఏసీపీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్ నుంచి సుబేదారి వరకు ర్యాలీ తీశారు. అలాగే హనుమకొండ లష్కర్ బజార్‌లోని మర్కజీ ప్రభుత్వ బాలికల స్కూల్‌లో జరిగిన అవగాహన కార్యక్రమానికి షీ టీమ్స్ సీఐ సుజాత హాజరయ్యారు.

ముగిసిన జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్

హనుమకొండ చౌరస్తా, జూన్ 26 : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్ ముగిసింది. ఆర్ట్స్ కాలేజీలో బుధవారం ఉదయం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌తో క్రీడా పోటీలు ముగిశాయి. ఈ నెల 13న 3కే రన్‌తో ప్రారంభమైన స్పోర్ట్స్‌మీట్‌లో చెస్, క్యారం, షటిల్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొదటి 4 విభాగాల్లో క్రీడలు గత వారమే ముగియగా, వర్షం కారణంగా క్రికెట్ పోటీలు ఆలస్యమైనట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య తెలిపారు. కెమెరామెన్స్–11 వర్సెస్ యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్టు 15 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసింది. ఓపెనర్ తిరుపతి 38 బాల్స్‌లో 56 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కెమెరామెన్స్–11 జట్టు 9 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి విజేతగా నిలిచింది.

ఆధునిక విద్య అందించేందుకు కృషి

దామెర, జూన్ 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం–శ్రీలో ఎన్నికైన ఈ పాఠశాలలో తరగతులు ప్రారంభమైన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు బెస్ట్–లైన్ పరీక్షలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేశ్‌కుమార్, ఇన్‌చార్జి హెచ్‌ఎం సహనలత, సీఆర్‌పీ రాజు పాల్గొన్నారు.

దండోరా రజతోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ఎల్కతుర్తి, జూన్ 26 : దండోరా రజతోత్సవాల కరపత్రాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జూలై 7న రవీంద్రభారతిలో జరిగే రజతోత్సవాలకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలస్వామి, జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్, నాయకులు గంగారపు యశ్వంత్, చిలుక రాజేశ్, బక్క రాజు, ఆర్ సాంబయ్య, కడారి రాజారాం, సాతూరి రాజమౌళి పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు

హసన్‌పర్తి, జూన్ 26 : డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ సూచించారు. అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు ట్రాఫిక్ రెగ్యులేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సార్ రిజిస్ట్రార్ అర్చనారెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు

రోడ్డు మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలు

ఆత్మకూరు, జూన్ 26 : రోడ్డుపై ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్మించాలి. కానీ కాం ట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా సీసీ రోడ్లు నిర్మించి విద్యుత్ స్తంభాలను రోడ్డు మధ్యలోనే వదిలేశారు. ఆత్మకూరుతో పాటు కామారం గ్రామాల్లో అక్కడక్కడా రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు ఉన్నా వాటిని తొలగించలేదు. ప్రమాదకరంగా ఉన్న ఈ స్తంభాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా

హనుమకొండ, జూన్ 26 : గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేశ్ మాట్లాడుతూ.. జిల్లాలోని పంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి 12 నెలల వరకు జీతాలు బకాయి ఉన్నాయని, ఇప్పటికే మండలాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జీపీలకు విడుదల చేయాల్సిన నిధుల్లో జాప్యం వల్లే జీతాలు ఆగుతున్నాయని అధికారులు చెబుతున్నారని, అయితే కొన్ని గ్రామపంచాయతీలో ఇచ్చుకుంటూ కొన్నింటిలో ఆపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చాగంటి వెంకన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గబ్బెట యాకయ్య, పల్లె రామన్న, ఎండీ షబ్బీర్, గట్టయ్య, రాములు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు
- పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు

హనుమకొండ, జూన్ 26 : నిత్యావసర ధరలను నియంత్రించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో నిత్యావసరాల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల నుంచి నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టమాట, పచ్చి మిర్చి కిలో రూ. 100, ఉల్లిగడ్డ రూ. 50కి చేరుకుందన్నారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినా కేంద్రం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. దళారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలు పెరిగేందుకు కారణమవుతున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర రావడం లేదు కానీ మార్కెట్‌లో కూరగాయల ధరలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ కార్యదర్శి సిరబోయిన కర్నాకర్, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్, నాయకులు కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, కామెర వెంకటరమణ, కండె నర్సయ్య, పూర్ణచందర్ పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో విఫలం..

ధర్మసాగర్ : కేంద్ర ప్రభుత్వం నిత్యావసరాలు, కూరగాయల ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్ అన్నారు. మండల కేంద్రంలో ధరలను తగ్గించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సరుకుల ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మునిగాల భిక్షపతి, మర్రిపెల్లి అంకూస్, చిలుక బాబు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి..

ఎల్కతుర్తి : నిత్యావసర ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, నాయకులు కర్రె లక్ష్మణ్, తండ మొండయ్య, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, అంబాల స్వామి, సూర మొగిలి, మేకల విజయ, పాటి సావిత్రి, తండా రాధిక, రాజిరెడ్డి, మరిపెల్లి తిరుమల, గడ్డం సంజీవ్, తంగెళ్ల కనకమ్మ, గొట్టెముక్కుల మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ : అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు



ధర్మసాగర్ : మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన సీపీఐ నాయకులు

రాయితీ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ, జూన్ 26 : బిందుసేద్యం పథకం ద్వారా రాయితీ పరికరాలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. పండ్లతోటలు, కూరగాయలు, మిరప, పూలతోటలకు ఈ ఆర్థిక సంవత్సరానికి 338 ఎకరాల్లో బిందుసేద్యం, 86 యూనిట్ల తుంపర్ల సేద్యం పరికరాలు, ఆయిల్‌పాం రైతులకు 1500 ఎకరాల్లో బిందు సేద్యం పథకం మంజూరు చేశారన్నారు. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, పెద్ద రైతులకు 80 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో పరికరాలు అందజేస్తారని తెలిపారు. రైతులు మీ సేవ ద్వారా తమ పేరును నమోదు చేసుకొని పట్టదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో జతచేసి జిల్లా ఉద్యాన కార్యాలయంలో, ఉద్యానవన అధికారికి (మానస, ఉద్యానవన అధికారి హనుమకొండ, 8977714068), మధులిక, ఉద్యానవన అధికారి పరకాల, 8977714069) అందజేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏఎస్సైలకు ఎస్సైలుగా ఉద్యోగోన్నతి

సుబేదారి, జూన్ 26 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏఎస్సైలుగా పనిచేస్తున్న ఎనిమిది మంది, ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు ఏఎస్సైలు 30శాతం డిపార్ట్‌మెంట్ సర్వీస్ కోటాలో సివిల్ ఎస్సైలుగా ఉద్యోగోన్నతి శిక్షణ పూర్తి చేసుకున్నారు. వరంగల్ కమిషరేట్‌కు చెందిన ఎండీ నజీర్, సీహెచ్ అమరేందర్‌రెడ్డి, జీ రమేశ్, ఎంకే భాగ్, కే సారంగపాణి, ఎస్ భీమారెడ్డి, ఎండీ యాకూబ్, కే కొమురయ్య, ఖమ్మం జిల్లా నుంచి జీ భీమా, కే సుబ్బారావు ఉన్నారు. వీరిని బుధవారం మల్టీజోన్ ఐజీ మహబుబాబాద్ జిల్లాకు అలాట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

ఉపాధ్యాయుడి వద్ద కన్నీటి పర్యంతమవుతున్న విద్యార్థులు

శాయంపేట, జూన్ 26 : నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సోషల్ ఉపాధ్యాయుడు కరుణాకర్, గణిత ఉపాధ్యాయుడు రామకృష్ణ, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సుచరిత, పీఈటీ రాజేశ్వర్లు బదిలీ అయ్యారు. ఉపాధ్యాయులను 8, 9, 10 తరగతుల విద్యార్థులు సన్మానించారు. ఎనిమిదేళ్లుగా పాఠశాలలో పనిచేసిన టీచర్లు బదిలీ కావడంతో విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు సుధాకర్, సునీత, రవికాంత్, మోహన్‌రావు, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

పరకాల, జూన్ 26 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులతో కలిసి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌ల కోసం ప్రచారం నిర్వహించారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ కల్పించేందుకు పలు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. అడ్మిషన్ల కోసం 9573956412లో సంప్రదించాలన్నారు.

హద్దురాళ్లు పాతిన వ్యక్తులపై కేసు

ఎల్కతుర్తి, జూన్ 26 : మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఎడ్ల తిరుపతిరెడ్డి భూమిలో అక్రమంగా ఖనీలు పాతిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపారు. తిరుపతిరెడ్డికి గ్రామ శివారులోని 462/1/2 సర్వే నంబర్‌లో 3.36 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో ఈ నెల 22న చంద్రమౌళి, నరేశ్, మరికొంత మంది వ్యక్తులు ఖనీలు పాతడమే కాకుండా పైపులైన్ ధ్వంసం చేశారు. తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : డీపీవో

భీమదేవరపల్లి, జూన్ 26 : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని డీపీవో లక్ష్మీ రమాకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని వంగర, రంగయ్యపల్లి గ్రామాలను సందర్శించారు. గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించిన అనంతరం డంపింగ్ యార్డు, నర్సరీని సందర్శించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కార్యదర్శులకు సూచించారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కాలనీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లలో నూతన సిలబస్

దామెర, జూన్ 26 : అంగన్‌వాడీ సెంటర్లలో మూడు నుంచి ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు నూతన పాఠ్య ప్రణాళిక ద్వారా విద్య అందించనున్నట్లు ఐసీడీఎస్ దామెర సెక్టార్ సూపర్‌వైజర్ రాణి తెలిపారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య నూతన పాఠ్య ప్రణాళిక(కరికులం) కరదీపికను పరకాల ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మితో కలిసి ఆవిష్కరించి బోధనపై శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు నూతన పాఠ్యాంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీ పద్మావతి, టీ పద్మావతి, పుణ్యవతి, రోజారాణి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అనధికారిక గెస్ట్‌హౌస్ సీజ్

వరంగల్, జూన్ 26 : వ్యాపార అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గెస్ట్ హౌస్‌ను బల్దియా అధికారులు సీజ్ చేశారు. బుధవారం సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్ అదేశాలతో శానిటరీ సూపర్‌వైజర్ మాదాసు సాంబయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ఎల్‌బీ నగర్‌లోని అనధికారికంగా నిర్వహిస్తున్న గెస్ట్ హౌస్‌ను సీజ్ చేశారు. కాలనీవాసుల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ చట్టం ప్రకారం గెస్ట్ హౌస్‌ను సీజ్ చేసినట్లు సీఎంహెచ్‌వో తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధరంసింగ్ ఉన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

హనుమకొండ, జూన్ 26 : నీట్‌లో జరిగిన అక్రమాలపై స్పందించకపోవడాన్ని నిరసిస్తూ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ.. బీజేపీ పాలిత రాష్ట్రాలు కేంద్రంగా నీట్ పశ్నపత్రాలు లీకయ్యాయని, ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ. 30 నుంచి రూ.50 లక్షలు వసూలు చేసినట్లు విచారణలో తేలినా ప్రధాని ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. దేశంలోని 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌టీఏ నిర్వహణలో అనేక లోపాలు వెలుగులోకి వచ్చినా నామమాత్రంగా చర్యలు తీసుకొన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు పల్లపు సురేశ్, రమణారెడ్డి, సంతోష్, రమేశ్, కృష్ణవంశీ, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడి అరెస్ట్

సుబేదారి, జూన్ 26 : సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగేంద్రనగర్‌లో 3 రోజుల క్రితం జరిగిన వివాహిత హత్య కేసులో నిందితుడిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంజులను ఆమె భర్త అశోక్ గొంతు నులిమి హత్య చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. వివాహేతర సంబంధం హత్యకు కారణంగా భావిస్తున్నట్లు చెప్పారు.